# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక




**కడియంను విమర్శిస్తే ఊరుకోం**

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు

4


సంపుటి : 01 | సంచిక : 181 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 31 మే 2026 | పేజీలు : 4




**సిగరెట్ మానెయ్..బిడ్డా.!**

నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

2



## ధాన్యం కొనుగోళ్లలో స్పీడ్ పెంచాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కేంద్ర నిర్వాహకులను అదేశించారు. శనివారం జిల్లాలోని లింగాల ఘనపురం మండలం లోని పటేల్‌గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, తదితర అంశాల గురించి ఆరా తీశారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తూకం వేస్తున్న విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. కాంటా ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం అకాల వర్షాల పరిస్థితులు ఉన్నందున రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా వెంటనే గన్నీ సంచుల్లో నింపి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో భాగంగా ట్రక్ షీట్ లు, కొనుగోళ్ల రిజిస్టర్‌లు, తూకం వివరాలను కలెక్టర్ పర్యవేక్షించారు. కొనుగోలు చేసిన ప్రతి ధాన్యం, రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, తూకం, లోడింగ్, రవాణా ప్రక్రియల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్రంలో అవసరమైన హమాలీలు, వాహనాలు అందుబాటులో ఉంచి, కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

### కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి మిల్లు వారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, రవాణా, అలాగే మిల్లుల వద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది అని కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, త్వరగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా అదనపు ట్రాక్టర్లు, లారీలను కేటాయించాలని సూచించారు.




# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**దనపు కలెక్టర్ బెన్ షా లోమ్**



**నర్మెట, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ ఐకెపి కేంద్ర నిర్వాహకులను అదేశించారు. శనివారం, జిల్లాలోని నర్మెట మండలంలోని వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రికార్డుల నిర్వహణ, తదితర అంశాల గురించి ఆరా తీశారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తూకం వేస్తున్న విధానాన్ని అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. కాంటా ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం అకాల వర్షాల పరిస్థితులు ఉన్నందున రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా వెంటనే గన్నీ సంచుల్లో నింపి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో భాగంగా ట్రక్ షీట్‌లు, కొనుగోళ్ల రిజిస్టర్‌లు, తూకం వివరాలను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. కొనుగోలు చేసిన ప్రతి ధాన్యం, రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, తూకం, లోడింగ్, రవాణా ప్రక్రియల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్రంలో అవసరమైన హమాలీలు, వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏం ఆర్ ఓ రామానుజాచారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సూర్యాపేట, జనగామ, సిద్దిపేట రైల్వే మార్గం కోసం విజ్ఞప్తి

**జనగామ , మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అనుసంధానం, ప్రజల చిరకాల కోరిక మేరకు సూర్యాపేటజనగాం సిద్దిపేట మీదుగా సుమారు 120 కి.మీ నూతన బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ నిర్మించాలని ఈ ప్రాంత ప్రజల పక్షాన సీనియర్ పాత్రికేయులు బులుసు ఈశ్వర్ కుమార్, కన్న పరశురాములు కోరారు ఈ మేరకు వారు రైల్వే మంత్రికి వినతి పత్రం పంపారు. సూర్యాపేట వరకు రైలు మార్గం మంజూరు అయిన నేపథ్యం లో దీనిని జనగామ మీదుగా సిద్దిపేట వరకు పొడిగిస్తే దక్షిణాదికి ఉత్తరాదికి ప్రస్తుతం ఉన్న కాజీపేట కు ప్రత్యామ్నాయంగా మరో మార్గం ఏర్పడుతుంది . కాజీపేట పై వత్తిడి తగ్గుతుంది. సికింద్రాబాద్ కాజీపేట మధ్య జనగాం జంక్షన్ గా ఏర్పడుతుంది. సూర్యాపేట సిద్దిపేట వరకు దాదాపు 150 కి.మీ. మేర పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. ప్రాజెక్ట్ ఆవశ్యకత గురించి వివరిస్తూ ప్రస్తుతం విజయవాడ కాజీపేట నాగపూర్ మెయిన్ లైన్, సికింద్రాబాద్ మన్మాడ్ లైన్ మధ్య తూర్పుపడమర కనెక్టివిటీ లేదు. ఈ లైన్ వల్ల సూర్యాపేటసిద్దిపేట డైరెక్ట్ లింక్ ఏర్పడుతుంది. సూర్యాపేట నుండి సిద్దిపేట/కరీంనగర్ వెళ్లేందుకు ప్రస్తుతం 270 కి.మీ ప్రయాణం. ఈ లైన్ వల్ల 150 కి.మీ దూరం, 4 గంటల సమయం ఆదా కాగలదని తెలిపారు. జనగామ సిద్దిపేట మార్గం లో రైల్వే లైన్ జనగామ కొమురవెల్లి నిర్మిస్తే చాలు. కొమురవెల్లి నుండి సిద్ది పేట వరకు రైల్వే లైన్ పూర్తి అయింది. ఈ మార్గం పూర్తిగా మైదాన ప్రాంతం. భూసేకరణ ఖర్చు తక్కువ. వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, గ్రానైట్ రవాణాకు అధిక ఫ్రైట్ రెవెన్యూ వస్తుంది. సూర్యాపేట, జనగాం, హుస్నాబాద్, సిద్దిపేట జిల్లాల్లో 25 లక్షల మందికి పైగా జనాభాకు రైలు సౌకర్యం లేదు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా ఎన్ హెచ్ 65, ఎన్హెచ్ 365 పై వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. రాబోయే 202627 రైల్వే బడ్జెట్‌లో సూర్యాపేట జనగాం సిద్దిపేట నూతన లైన్ కోసం సర్వే మంజూరు చేసి, నిధులు కేటాయించవలసిందిగా కోరుచున్నాము. ఈ ప్రాజెక్ట్‌ను వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కేటగిరీ కింద పరిగణించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌కు ఈ లైన్ సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేయగలరనీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను మన్నించి, ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదముద్ర వేసి మా ప్రాంత అభివృద్ధికి తోడ్పడగలరని వారు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండలంలోని ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యాన్ని త్వరితగతిన తరలించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచనల మేరకు శనివారం రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, సీఐ, ఎస్ఐ, ఐకేపీ అధికారులు, లారీ కాంట్రాక్టర్లతో రాంబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నిల్వలు, తరలింపు ప్రక్రియ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పంటను విక్రయించిన తర్వాత ఎలాంటి ఆలస్యం లేకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న కొనుగోళ్లను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రాజేష్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నరేష్, ఐకేపీ ఏపీఎం, సీసీలు ఎల్లాస్వామి, సరోజన, లారీ కాంట్రాక్టర్లు, నాయకులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, కోళ్ల రవి గౌడ్, నామాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




# సిగరెట్ మానెయ్..బిడ్డా.!



సిగరెట్ మానెయ్ బిడ్డా..
ఏమండి స్మోకింగ్ మనరా.?! ప్లీజ్
నాన్నా..స్మోకింగ్ కిల్స్ యూ.. నాన్న.

ఈ మాటలు..విని,విని
ఆ అలవాటు మనలేక
గోడకు ఫోటో ఐ"పోయే" బదులు..
ఒక్క క్షణం మనల్ని ప్రాణంగా..
ప్రేమించే వారి కోసం..
సిగరెట్ అలవాటు ను జీవితంలో నుంచి
విసిరి అవతల పారెయ్యండి.

పొగాకు, సిగరెట్ మానడం కష్టం కావచ్చు.
కానీ అసాధ్యం కాదు.

ఒక రోజు సిగరెట్ లేకుండా ఉండగలిగితే,
ఒక వారం కూడా ఉండగలరు. ఒక వారం
గడిస్తే, ఒక జీవితం గెలవగలరు.

మీ పిల్లల కోసం.. మీ తల్లిదండ్రుల కోసం..
మీ భార్య కోసం.. ముఖ్యంగా మీ ప్రాణం
కోసం..
సిగరెట్ వెలిగించినప్పుడు మనం కేవలం
పొగను కాదు.. మన జీవిత కాలాన్ని
కాలుస్తున్నాం.
పొగాకు మొదట అలవాటుగా వస్తుంది...
తర్వాత అవసరంగా మారుతుంది...
చివరికి మనిషిని నిశ్శబ్దంగా మరణం వైపు
నడిపిస్తుంది.
అందుకే ఈ World No Tobacco Day
సందర్భంగా మనమందరం ఒక మాట
మనస్ఫూర్తిగా చెప్పకోవాలి: "పొగాకు
కాదు... ప్రాణమే ముఖ్యం." ఎందుకంటే
ఒక సిగరెట్ ఆర్పేస్తే ఒక జీవితం
వెలుగుతుంది.
చివరిగా ఏమంటే
సరదా అంటూ సిగరెట్ వెలిగించావు
ఓ మనసా...
సంతోషం వస్తుందనుకుని
చేరదీసావు ఆ విషమా...
ఒక్క క్షణం మత్తుకై ఊపిరినే
అమ్ముకున్నావు...
చివరికి నీ కుటుంబాన్నే కన్నీటిలో
ముంచేశావు...

అమ్మ పలికిన మాటలను
గాలిలో కలిపేశావు...
"మానేయ్ బిడ్డా..." అన్న ప్రేమను నవ్వులో
మర్చేశావు..
ఇప్పుడు అదే అమ్మ గుండెలో నిశ్శబ్దం
మిగిలింద..
నీ దగ్గు శబ్దమే ఇంటంతా ప్రతిధ్వనిగా
నిలిచింది..
భార్య కళ్లలో ఎన్నో కలలు వెలిగేవి
నిన్నతో..
పిల్లల నవ్వుల్లో ప్రపంచం కనిపించేది
నీత.. కానీ పొగాకు పొగలో ప్రేమంతా
కరిగిపోయింది..
ఆ ఇంటి ఆనందం కన్నీటి నదిగా
మారిపోయింది...


"నాన్నా..." అంటూ పిలిచిన చిన్నారి
స్వరం విన్నావా..?
నీ ఊపిరి కోసం ఆ దేవుణ్ణి ఎంత అడిగిందో
తెలుసా..?
ఆ చిన్న చేతుల్లో భయం వణికింది నిన్ను
చూసి...
ఆ పసి హృదయం ముక్కలైంది నీ బాధను
చూసి..
ఆసుపత్రి మంచంపై నిశ్శబ్దంగా
పడుకున్నావు..ఆక్సిజన్ ఊపిరితో చివరి
క్షణాలు లెక్కపెట్టుకున్నావు...
"మానేసి ఉంటే బాగుండేది.."
అన్న నీ ఒక్క మాట...
భార్య గుండెల్లో శాశ్వత గాయమై
మిగిలిపోయింది ఆ బాధ...
ఇప్పుడు గోడపై ఫోటోగా మాత్రమే
మిగిలిపోయావు..
పిల్లల జ్ఞాపకాల్లో నిశ్శబ్ద తండ్రివై
నిలిచిపోయావు..
కాలిపోయింది సిగరెట్ కాదు..
ఒక కుటుంబం జీవితం..
పొగలో కలిసిపోయింది ఒక ఇంటి
ఆనంద గీతం..
పొగాకు మొదట సరదాగా చేతిలో
చేరుతుంది..
తర్వాత నెమ్మదిగా ప్రాణాన్నే కాల్చేస్తుంది...
ఒక్క మనిషిని కాదు.. కుటుంబాన్నే
కూల్చేస్తుంది..
చివరికి కన్నీటి చరిత్రగా మిగిలిపోతుంది..
అందుకే ఓ మనిషీ..ఇప్పటికైనా మేలుకో..
నీ పిల్లల భవిష్యత్తుకోసం ఆ సిగరెట్‌ను
వదిలేయ్.
నువ్వు ఆర్పేది చిన్న పొగ కాదు..
మృత్యు జ్వాల...
నువ్వు కాపాడేది నీ కుటుంబం..
వారి ప్రేమ..



- మాచన రఘునందన్, డిప్యూటీ తహసీల్దార్, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్, టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత , 9441252121

# ఎమ్మెల్యే కడియంను విమర్శిస్తే ఊరుకోం..

- **జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు హెచ్చరిక**



**రఘునాథపల్లి, మన చౌరాస్తా:** దేవాదుల ప్రాజెక్టు సృష్టికర్తగా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే బీజేపీ నాయకులను జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీశ్ చంద్రారెడ్డి హెచ్చరించారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని మారుజోడు రాంబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర, మద్దతు ధర ప్రకటించి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ మేకల నరేందర్, వరలక్ష్మి, గాదె మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కడారి రవి, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# నర్మెటలో అభివృద్ధి పనులపై సమీక్ష

**నర్మెట, మన చౌరాస్తా :** నర్మెట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు పాల్గొని అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ స్థాయి సమస్యలపై సమీక్ష నిర్వహించారుఅధికారులు గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి పనులను శాఖల సమన్వయంతో వేగవంతం చేయాలని సూచించారు. సర్పంచులు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కావ్య శ్రీనివాసన్ మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఆర్వో రామానుజాచారి, ఎంపీఓ వెంకట మల్లికార్జున, ఎంఈఓ ఐలయ్య, ఇరిగేషన్ ఇంజనీర్ ప్రజ్వల్, ఏఈ ప్రదీప్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# నది జలలతో సోమేశ్వరుడికి అభిషేకం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** చార్ధామ్ యాత్ర పరిపూర్ణంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పండితులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యాంశర్మలు పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కి నది జలలతో అభిషేకాలు నిర్వహించారు. సోమేశ్వరునికి గంగోత్రి, యమునోత్రి నది జలలతో సోమేశ్వర స్వామికి విశేషాలు అభిషేకాలు జరిపించారు.

# బాధిత కుటుంబానికి సాయం


**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రాపోలు వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పరామర్శించా రు.25 కేజీల బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఆసరా ఇవ్వడం ఆత్మ సంతృప్తినిస్తుందని తెలిపారు.కార్యక్రమానికి సహకారాన్ని అందించిన ప్రభుత్వం ఉపాధ్యాయుడు చిదురాల గడ్డం శ్రీనివాస్ కి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, యువజన నాయకులు బైరు భార్గవ్ పాల్గొన్నారు.





# రోడ్డు పనులు పూర్తి చేయాలని..

**వరంగల్, మన చౌరాస్తా :** ఖిలా వరంగల్ తూర్పు కోట బండ రోడ్ నుండి ఎస్సీ కాలనీ, ముదిరాజ్ వాడకు వెళ్లే ప్రధాన రహదారిని తవ్వి నెలలు గడిచినా ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడంపై స్థానిక ప్రజలు, MCPIU ఖిలా వరంగల్ ఏరియా కమిటీ నాయకులకు మండిపడ్డారు. ఈ రహదారి గుండా ప్రతిరోజూ వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, వాహనదారులు కంకర రోడ్డుపై ప్రయాణిస్తూ జారి పడుతున్నారని తెలిపారు. పాత రోడ్డును తవ్వి కొత్త రహదారి వేయకుండా కేవలం కంకర పోసి వదిలేయడంతో ప్రజలు నడవడానికి ఇబందిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పనుల ఆలస్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాలు పడితే రహదారి మొత్తం బురదమయంగా మారి ప్రమాదాలకు దారితీస్తోందని, రాత్రి సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు, మంత్రి కొండా సురేఖ సమస్యను పట్టించుకోవడం లేదని, ఏ కారణంతో రోడ్ పనులు ఆలస్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుంచు జగదీశ్వర్ mcpiu నగర సహాయ కార్యదర్శి, తూర్పు కోట శాఖ కార్యదర్శి రాయినేని ఐలయ్య, నగర నాయకులు నాలివలా రవి, బంగారు రామస్వామి, సుంచు సరోజన, బుజ్జి బోలుగుడు, రాములమ్మ, ఈశ్వరమ్మ, వినోదా, రాజు శ్రీనివాస్, శ్రీను పాల్గొన్నారు.



# మాణిక్యపూర్‌లో ఎల్లమ్మ తల్లి బోనాలు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మండలంలోని ఉమ్మడి మాణిక్యపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలను భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని తలపై బోనాలు మోసుకుంటూ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

డప్పు సప్పులు, మంగళ వాయిద్యాలు, భక్తి గీతాలు, ఊరేగింపులతో గ్రామ వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా ప్రతి సంవత్సరం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బోనాలు గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. వేడుకల్లో ఉమ్మడి మాణిక్యపూర్ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోగా, గ్రామమంతా ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి సుభిక్షం, శాంతి చేకూరాలని భక్తులు ఆకాంక్షించారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**